క్లుప్తంగా

నీటి కోసం రోడ్డెక్కిన మహిళలు



నిరసన తెలియజేస్తున్న మహిళలు

మడకశిర: నగర పంచాయతీ పరిధిలోని పావగడ రోడ్డులో నివాసం ఉన్న ప్రజలు నీటి కోసం రోడ్డెక్కారు. ప్రజలు నిరసనకు దిగడంతో రెండు గంటల పాటు పావగడ-కళ్యాణదుర్గం- మడకశిర ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. 15 రోజులుగా నీటి కోసం అవస్థలు పడుతున్నామని వెంటనే నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. 24 గంటల్లోపు సమస్య పరిష్కరిస్తామన్న మున్సిపల్ అధికారుల హామీతో వారు ఆందోళన విరమించారు.

మున్సిపల్ కార్మికుల రిలే దీక్షలు



రిలే దీక్ష చేస్తున్న కార్మికులు

హిందూపురం: మున్సిపల్ కార్మికుల కష్టం చూసి గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో కార్మికుల సంక్షేమం కోసం విడుదలచేసి జీఓలను ప్రస్తుతం పట్టించుకోవడం దారుణమని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జడ్పీ శ్రీనివాసులు అన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీసు వద్ద మున్సిపల్ కార్మికులు కార్మికులు శనివారం దీక్షలు చేట్టారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఆవుకు అంత్యక్రియలు



ఆవు అంత్యక్రియలకు ఏర్పాట్లు చేసిన దృశ్యం

సోమందేపల్లి (పరిగి): పరిగి మండలంలోని శాసనకోటలో ఆంజనేయ స్వామికి మొక్కుబడి కోసం వదిలిన ఆవు శనివారం మృతి చెందింది. దీంతో గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో అంత్యక్రియలు నిర్వహించారు. గ్రామంలో ఊరేగించి సంప్రదాయం ప్రకారం ఖననం చేశారు.

ముగ్గుల పండుగ సంక్రాంతి

- సంక్రాంతి ముగ్గులకు సిద్ధమవుతున్న మహిళలు



హిందూపురం అర్బన్: సంక్రాంతి సందడి మొదలైంది. ప్రత్యేకంగా ఈ పండుగకు ముగ్గుల పండుగ అని కూడా అంటాం. ధనుర్మాసం ప్రారంభమైనప్పటి నుంచి పల్లెలు, పట్టణాలు తేడా లేకుండా ఇళ్ల ముందు కళ్లాపి చల్లి రంగురంగుల ముగ్గులు వేస్తుంటారు. తెల్లరక ముందే తమ ఇళ్ల ముందు ఆణి ముత్యాలాంటి ముగ్గులను మహిళలు పోటా పోటీగా వేస్తూ రంగులతో తీర్చిదిద్దుతుంటారు.

రంగుల కొనుగోళ్లు

రెండు రోజుల ముందే పండుగ సందడి వచ్చేసింది. పాఠశాలలు, కళాశాలలకు సెలవులివ్వడంతో యువతులు ఇళ్ల ముందు ముగ్గులు వేయడంలో పోటీ పడుతున్నారు. పట్టణాల్లో పలు సంఘాల వారు ముగ్గుల పోటీలు నిర్వహించి సంప్రదాయాలను ప్రోత్సహిస్తున్నారు. ఫలితంగా మార్కెట్‌లో ముగ్గులు వేసేందుకు అవసరమైన రంగుల విక్రయాలు సాగుతున్నాయి. ముగ్గులు వేసేందుకు అవసరమైన రంగులు మార్కెట్‌లో ఇష్టంగా కొంటున్నారు. ముగ్గుల పుస్తకాలతో పాటు ఆన్‌లైన్‌లో ముగ్గుల బొమ్మలను వెతికి మరీ రంగు రంగుల ముగ్గులను ఇళ్ల ముంగిళ్లలో వేస్తూ ఇతరులను ఆకట్టుకొనేలా ఎంతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు.

పూలు, పండ్ల కొనుగోలు

మార్కెట్‌లో సంక్రాంతికి పూలు, పండ్లు కొనుగోలుకు మహిళలు మక్కువ చూపుతున్నారు. వివిధ పూజా సామగ్రిని కూడా కొనుగోలు చేస్తున్నారు. బట్టల దుకాణాలు, నిత్యావసర దుకాణాలు కూడా కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి.



అమ్మకానికి ఉంచిన అనపకాయలు, వేరుశనక్కాయలు, గంజిగడ్డలు

ముగ్గుపిండి రంగులకు డిమాండ్

హిందూపురం పట్టణంలోని రోడ్లపై, దుకాణాల్లో రంగులను అమ్ముతున్నారు. రంగులు కలిపిన ముగ్గుపిండికి మార్కెట్‌లో డిమాండ్ ఎక్కువగా ఉంది. అలాంటి ముగ్గుపిండి రంగులను బట్టి దాదాపు ఒక్కొక్కరు 10 రంగుల వరకు రంగుకు రూ.15–20 వరకూ పెట్టి కొంటున్నారు. కిలో ముగ్గు పిండి రూ 60–70 వరకూ అమ్ముతున్నారు. పలు రంగుల కలిపిన ప్యాకెట్లు రంగుల రకాలను బట్టి రూ.60–100 వరకూ అమ్మకం చేస్తున్నారు.



హిందూపురంలో అమ్మకానికి ఉంచిన రంగులు, చెరుకు గడలు

సంక్రాంతి ముగ్గు ప్రత్యేకం



సంక్రాంతికి పండుగ రోజు ఇంటి ముందు ఏ ముగ్గు వేయాలని ఇప్పటికే అన్వేషణ మొదలు పెట్టాను. భోగి, సంక్రాంతి రోజు ముగ్గులను వేసి వాటికి రంగులు రంగవల్లులతో తీర్చిదిద్దుతాను. ప్రత్యేక పూజలు చేసి, చేసిన వంట కాలు దేవుడికి నైవేద్యం పెట్టి వచ్చిన బంధువులతో సంతోషంగా పండుగ జరుపుకుంటాము.

– శ్రీలక్ష్మి, హిందూపురం

పోటా పోటీగా ముగ్గులేస్తాం



సంక్రాంతి వచ్చిందంటే సందడే సందడి. ముఖ్యంగా మా ఊళ్లో ఇళ్ల ముందు పోటా పోటీగా ముగ్గులు వేస్తుంటాం. ముగ్గుల్లోనే పండుగ సంబరం అంతా కనిపించేలా తీర్చిదిద్దుతాం. రంగవల్లులు, పూలతో అలంకరణ చేస్తుంటాము. ప్రత్యేక వంటకాలు చెప్పనవసరం లేదు. ఇక అనుపకాయలు, చెరుకులు , దోసెలు ఈ పండుగ ప్రత్యేకం. మా గ్రామంలో వారం రోజులు పండుగ సందడి ఉంటుంది.

– రాధ, కోడూరు, చిలమత్తూరు మండలం

రేనాటి వీరుడు వడ్డే ఓబన్న

హిందూపురం: వడ్డే ఓబన్న బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన యోధుడని వైఎస్సార్‌సీపీ హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్.దీపిక అన్నారు.పేద రైతులు, ప్రజల హక్కుల సాధన కోసం పోరాడిన రేనాటి వీరుడన్నారు. వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా పట్టణంలోని శ్రీకంఠపురంలోని వడ్డే ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకుడు గుడ్డంపల్లి వేణురెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కురుబ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్‌ఏ.శివ, కన్వీనర్లు మన్సూర్‌ఖాన్, సీఎన్‌పీ నాగరాజు, రాము, నిసార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వడ్డే ఓబన్నపై రచయిత, కవి అబ్దుల్ అజీజ్ రాసిన జీవిత చరిత్ర పుస్తకాలను ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో శ్రీకంఠపురం సర్కిల్ వద్ద ఆవిష్కరించారు. వడ్డే ఓబన్న జయంతిని హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల్లోని అన్ని ప్రాంతాల్లోనూ ఘనంగా నిర్వహించారు.



వడ్డే ఓబన్న విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దీపిక, పార్టీ శ్రేణులు

సావిత్రిబాయి అడుగు జాడల్లో నడవాలి

పావగడ: దేశంలోనే మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అడుగుజాడల్లో నడవాలని స్థానిక ఎమ్మెల్యే హెచ్‌వీ వెంకటేశ్ అన్నారు. సావిత్రి.. మహిళలకు ప్రత్యేక పాఠశాలను ఏర్పాటు చేసి మహిళాభ్యుదయానికి నాంది పలికారని కొనియాడారు. స్థానిక ఎస్‌ఎస్‌కే భవనంలో శనివారం నిర్వహించిన సావిత్రి బాయి జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సావిత్రిబాయి పూలే ఉపాధ్యాయినుల సంఘం ఎమ్మెల్యే కోరింది. ఈ సందర్భంగా కన్నడ చలన చిత్ర నటి వినయ్‌ప్రసాద్ , సంఘం అధ్యక్షురాలు డా లత గుళ్లూరు, బీఈఓ ఇంద్రాణమ్మ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

మడకశిర: నియోజకవర్గంలోని మడకశిర, గుడిబండ ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులకు ఈనెల 25 లోగా దరఖాస్తులు చేసుకోవాలని సీడీపీఓ నాగమల్లేశ్వరి ఒక ప్రకటనలో కోరారు.

ఖాళీ పోస్టులు, రిజర్వేషన్ల వివరాలు

గ్యారగొండనహల్లి–అంగన్‌వాడీ కార్యకర్త (ఓసీ), కేపాళ్యం– మినీ అంగన్‌వాడీ కార్యకర్త (బీసీ–ఏ), కే గొల్లహట్టి–హెల్పర్ (ఓసీ), కనకనపల్లి–హెల్పర్ (బీసీ–ఏ), మోరుబాగల్–2–హెల్పర్ (ఓసీ), తిమ్మలాపురం–హెల్పర్(పీహెచ్), పత్తికుంట–హెల్పర్(ఓసీ), గుడ్డంపల్లి–హెల్పర్(ఓసీ)

హైకోర్టును ఆశ్రయించిన బాధితుడు

పెనుకొండ: సోమందేపల్లి మండల కేంద్రంలో తన భూమిని కూటమి నాయకులు కబ్జా చేసిన విషయంపై హైకోర్టును ఆశ్రంచినట్లు ఆ గ్రామానికి చెందిన మాదిగ ముత్యాలు తెలిపారు. తన వద్ద కొనుగోలు చేసిన భూమిని వదిలి మరో భూమిలో ఫెన్సింగ్ వేశారని, దీనిపై ఇప్పటికే హైకోర్టులో పిల్ వేశానన్నారు. ఇందుకు సంబంధించిన ఆధారాలను హైకోర్టుకు సమర్పించానన్నారు.

ఆలయంలో చోరీ

హిందూపురం అర్బన్: హిందూపురం మండలం సంతేబదనూరులో ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం వేకువ జామున దొంగలు హుండీలోని నగదు దోచుకెళ్లారు. సీసీ కెమెరాలు, మానిటర్, డివైడర్లను ధ్వంసం చేశారు. అప్‌గ్రేడ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆలయ ఈఓ నరసింహరాజు తెలిపారు.

9 మంది బైండోవర్

సోమందేపల్లి: మండలంలోని రూకలపల్లి వద్ద ఈ నెల 4న పేకాట ఆడుతూ పట్టుబడిన 9 మందిని తహసీల్దార్ రెడ్డి శేఖర్ ఎదుట శనివారం బైండోవర్ చేసినట్లు ఎస్‌ఐ రమేష్ బాబు తెలిపారు.

నేడు కురుబవాండ్లపల్లిలో కాఫీ విత్ వైఎస్సార్‌సీపీ

పెనుకొండ రూరల్: మండలంలోని కురుబవాండ్లపల్లిలో ఆదివారం ఉదయం 7 గంటలకు కాఫీ విత్ వైఎస్సార్‌సీపీ కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు పట్టణ, మండల కన్వీనర్లు నరసింహులు, సుధాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

18న మండల మీట్

సోమందేపల్లి: మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 18న మండల సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ నరేంద్ర కుమార్ తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

పెనుకొండ: ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సీఐ రాఘవన్ తెలిపారు. పట్టణంలోని నారాయణమ్మ కాలనీ, జగనన్న కాలనీలో సంక్రాంతి సెలవుల్లో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శనివారం సమావేశాలు నిర్వహించి పలు సూచనలు, సలహాలు అందించారు. సెలవుల్లో ఇతర ప్రాంతాలకు వెళ్లే వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎస్ఐ. వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ రవాణాపై నిఘా ఉంచండి

చిలమత్తూరు: కర్ణాటక మద్యం, ఇసుక అక్రమ రవాణాపై నిఘా ఉంచాలని ఆర్‌డీఓ ఆనంద్‌కుమార్ రెవెన్యూ, ఎక్సైజ్ సిబ్బందిని ఆదేశించారు. ఎక్సైజ్ డీఎస్పీ వెంకటేశ్వరరావుతో కలిసి మండలంలోని 44వ నంబరు జాతీయ రహదారి కొడికొండ చెక్‌పోస్టును తనిఖీ చేశారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

మడకశిర: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శనివారం సంక్రాంతి వీపీపీ ప్రీమియర్ లీగ్ లెదర్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్ పోలీసులు, జర్నలిస్టుల ఆధ్వర్యంలో జరుగుతోంది. స్థానిక రూరల్ సీఐ రాజ్‌కుమార్ పోటీలను ప్రారంభించారు. ఉపాధ్యాయులు, రాజకీయ నాయకుల మధ్య తొలి మ్యాచ్ జరిగింది. కార్యక్రమంలో పోలీసులు, ఉపాధ్యాయులు, జర్నలిస్టులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు



కదిరేపల్లిలో చెక్‌పోస్టు ఏర్పాటు చేయడానికి స్థలాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ ఆనందకుమార్

అగళి: ఇసుకను అక్రమంగా కర్ణాటక రాష్ట్రానికి తరలిస్తే కఠిన చర్యలు తప్పవని పెనుకొండ డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ ఆనందకుమార్ హెచ్చరించారు. మండల పరిధిలోని సరిహద్దులో నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. మండల పరిధిలోని సువర్ణముఖి వంక ఇసుకను కర్ణాటక సరిహద్దు ప్రాంతానికి తరలిస్తున్నారని ఫిర్యాదు రావడంతో కదిరేపల్లి, నందరాజనపల్లి నుంచి అక్రమంగా ఇసుక వెళ్లకుండా చెక్ పోస్టును ఏర్పాటు చేయడానికి స్థలాన్ని పరిశీలించారు. తహసీల్దార్ సుబ్బరావు, మడకశిర సీఐ రాజుకుమార్, ఎస్ఐ వీరేష్, తదితరులున్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

మడకశిరరూరల్: మండల పరిధిలోని ఉగ్రేపల్లి సమీపంలోని అటవీ ప్రాంతంలో శనివారం 11 కేవీ విద్యుత్ తీగలు కింద పడ్డాయి. ఆ సమయంలో ప్రజలు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. గమనించిన విద్యుత్‌శాఖ అధికారులు కింద పడ్డ వైర్లను చెట్టు కొమ్మపై ఉంచి మరమ్మతు చేపట్టారు.

వైఎస్సార్‌సీపీలో నూతనోత్సాహం

లేపాక్షి: వైఎస్సార్‌సీపీ జిల్లా,మండల కమిటీల ఎంపికతో ఆ పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొంది. లేపాక్షి మండల కన్వీనర్‌గా ఎంపికైన నిస్సార్, జిల్లా కార్యదర్శిగా ఎంపికైన కొత్తపల్లి శ్రీనివాసరెడ్డిలను ఆ పార్టీ శ్రేణులు శనివారం ఘనంగా సన్మానించారు. ముందుగా మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల కన్వీనర్, జిల్లా కార్యదర్శులను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. వైస్ ఎంపీపీ అంజినరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు బషీర్, మాజీ ఎంపీపీ హనోక్, చోళసముద్రం ఉపసర్పంచ్ చంద్ర, నాయకులు రామాంజి, రవి, రామాంజినేయులు, బోర్ల అంజనరెడ్డి, నరసింహమూర్తి, ఇర్ఫాన్, నంజిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, వెంకటరెడ్డి, శ్యాంప్రసాద్‌రెడ్డి, రవీంద్రరెడ్డి, రామాంజి, శంకర్‌రెడ్డి, ముజ్జు, ముత్తజా తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు: వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌ను మళ్లీ సీఎంగా చేసుకోవడమే లక్ష్యంగా పనిచేస్తామని ఆ పార్టీ మండల నూతన కన్వీనర్ ఎస్.రామకృష్ణారెడ్డి అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన మండల కేంద్రంలోని మహానేత వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. అనంతరం బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాఘవేంద్రరెడ్డి, సింగిల్‌విండో అమరనాథ్, నాయకులు సురేష్‌కుమార్‌రెడ్డి, వెంకటరెడ్డి, బాబేనాయక్, లక్ష్మీపతిరెడ్డి, రమేష్, అంజన్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, నయిముల్లా, నవాబ్, నంజిరెడ్డి, విష్ణురెడ్డి, అయూబ్,వెంకటరాముడు, కార్యకర్తలు పాల్గొన్నారు.



హిందూపురం: వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దీపిక దంపతులను సన్మానిస్తున్న పట్టణ ఏ,బీ బ్లాక్ కన్వీనర్లు



అగళి: వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జయకుమార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

మడకశిరరూరల్: సాధ్యం కాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఏడు నెలలు పూర్తయినా సంక్షేమ పథకాలను అమలు చేయకపోవడం దారుణమని వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి మండిపడ్డారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా ఆయన్ను నియమించడంతో ఆనందరంగారెడ్డిని నాయకులు, కార్యకర్తలు శనివారం శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

అగళి: వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప తెలిపారు. మండల పరిధిలోని రామపురంలో జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ జయకుమార్ నివాసంలో కార్యకర్తలతో సమవేశం నిర్వహించారు. జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జయకుమార్ నియమించినందుకు సమన్వయకర్త ఈరలక్కప్పను జయకుమార్ పూలమాలు, శాలువాతో సన్మానించారు. మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, వైస్ సర్పంచ్ మంజు, మండల సోషల్ మీడియా కన్వీనర్ నారాయణ, నాయకులు తిమ్మరాయప్ప, నాగరాజు, బోజేగౌడ్, హనుమంతు పాల్గొన్నారు.

నూతన కమిటీలపై నాయకుల హర్షం

మడకశిర: నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ నాయకులకు వివిధ కమిటీల్లో పార్టీ హైకమాండ్ స్థానం కల్పించింది. రొళ్ల మాజీ మండల కన్వీనర్ శివప్రసాద్‌కు జిల్లా ఉపాధ్యక్ష పదవి దక్కింది. మాజీ ఏడీసీసీ బ్యాంక్ ఉపాధ్యక్షుడు ఆనందరంగారెడ్డిని జిల్లా అధికార ప్రతినిధిగా, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా జయకుమార్, నటరాజులకు అవకాశం కల్పించారు. అలాగే జిల్లా యాక్టివిటీ సెక్రటరీలుగా మద్దన్న, లోకేశ్‌లను నియమించారు.

వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి

- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దీపిక

హిందూపురం: నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ బలోపేతానికి సమష్టిగా కృషి చేద్దామని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టీఎన్.దీపిక అన్నారు. హిందూపురం నియోజకవర్గానికి సంబంధించి నూతనంగా పట్టణ, మండల కన్వీనర్ల నియామకం జరిగిన సందర్భంగా శనివారం పార్టీ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. టీఎస్.దీపిక, నియోజకవర్గ నాయకుడు గుడ్డంపల్లి వేణురెడ్డిలకు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. దీపిక మాట్లాడుతూ నియోజకవర్గంలో కన్వీనర్ల నియామకాలతో నూతనోత్సాహం నెలకొందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కూటమి ప్రభుత్వంతో పాటు నియోజకవర్గంలో జరుగుతున్న నియంత పాలనపై పోరాటాలకు సిద్ధమవుదామని పిలుపునిచ్చారు. నూతన పట్టణ ఏ,బీ బ్లాక్ కన్వీనర్లు మన్సూర్‌ఖాన్, సీఎన్‌పీ నాగరాజు, హిందూపురం మండల కన్వీనర్ రామాంజినేయప్ప, లేపాక్షి కన్వీనర్ నిసార్, చిలమత్తూరు కన్వీనర్ రామకృష్ణారెడ్డి, ఆర్గనైజర్ కార్యదర్శులు గిరిశ్ బాబు, తిప్పేరుద్రయ్య, అధికార ప్రతినిధి శివశంకర్‌రెడ్డి, యాక్టివీటి కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, గిరిధర్‌బాబు ప్రత్యేకంగా దీపిక, వేణురెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కురుబ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్‌ఏ.శివ, వివిధ విభాగాల అధ్యక్షులు నాగమణి, మార్కెట్ చాంద్, వైస్ ఎంపీపీ అంజన్‌రెడ్డి, శ్రీరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉపాధ్యక్షుడిగా శివప్రసాద్



రొళ్ల: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా మాజీ మంత్రి హెచ్‌బీ నర్సేగౌడు తనయుడు, మాజీ మండల కన్వీనర్ డాక్టర్ శివప్రసాద్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి వైఎస్సార్‌సీపీని మరింత బలోపేతం చేయడానికి అన్ని విధాలుగా కృషి చేస్తానన్నారు. తన ఎంపికకు సహకరించిన జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్, సమన్వయకర్త ఈరలక్కప్పకు కృతజ్ఞతలు తెలిపారు.

నియామకాల్లో గోరంట్లకు పెద్దపీట



రాఘురామిరెడ్డి



మేదర శంకర్



ఫక్రుద్దీన్ సాహెబ్



పల్లి రామకృష్ణారెడ్డి

గోరంట్ల: సత్యసాయి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కమిటీలో గోరంట్ల మండలానికి పార్టీ పెద్దలు పెద్ద పీట వేశారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా గోరంట్ల మండలం బూదిలి సహకార సంఘం అధ్యక్షుడు నార్శింపల్లి రఘురామిరెడ్డిని, పార్టీ అధికార ప్రతినిధిగా మేదర శంకర్, పార్టీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడిగా మాజీ ఎంపీపీ, పాలసముద్రం ఫక్రుద్దీన్‌సాహెబ్, పార్టీ జిల్లా ట్రెజరర్‌గా బాలన్నగారిపల్లి రామకృష్ణారెడ్డిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే ధ్యేయంగా పని చేస్తామన్నారు.



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

అపూర్వ సమ్మేళనం

పెనుకొండ: పట్టణంలోని సత్యసాయి కళాశాలలో 2011 నుంచి 2014 సంవత్సరం వరకూ చదివిన డిగ్రీ విద్యార్థులు శనివారం అదే కాలేజీలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. వారంతా నాటి జ్ఞాపకాలను నెమరవేసుకొని సంతోషంగా గడిపారు. అధ్యాపకులు రవి, మహేష్, కుళ్లాయిరెడ్డి, నరేంద్ర, రఫిక్, రవళి తదితరులు పాల్గొన్నారు.

శనిత్రయోదశి పూజలు

హిందూపురం: శనిత్రయోదశిని పురస్కరించుకుని పట్టణంలోని శనేశ్వరాలయాల్లో శనివారం ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. డీబీ కాలనీ, టీచర్స్‌కాలనీలోని శనేశ్వరస్వామి ఆలయాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. మరోవైపు శ్రీనివాస మందిరం వద్ద వినాయక ఆలయంలో విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. పల్లకీలో ఉత్సవమూర్తిని కొలువుదీర్చి పల్లకీని ఆలయ ప్రాకారోత్సవం నిర్వహించారు.



దీపిక దంపతులను సన్మానిస్తున్న హిందూపురం మండల కన్వీనర్ రామాంజినేయప్ప



లేపాక్షి: మహానేత వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



చిలమత్తూరు: నూతన మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డికి అభినందనలు తెలుపుతున్న నాయకులు



మడకశిర: వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి ఆనందరంగారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం